RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

ఛైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 266 పేజీలు - 08 మంగళవారం 19 ఆగస్టు 2025




## వేములవాడలో భక్తుల రద్దీ

తొలి అక్షరం/వేములవాడ,ఆగస్ట్18: రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రం వేములవాడలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో భారీగా భక్తులు బారులుతీరారు. ఈ నేపథ్యంలో గర్భాలయంలో ఆర్జిత అన్న పూజల సేవలను అధికారులు రద్దుచేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు వేచిఉండటంతో స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతున్నది. తెల్లవారుజామునే రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. కోడె మొక్కులు తీర్చేందుకు పలువురు ముందుకు వచ్చారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

- బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపనలో సిఎం





తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్18: బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని మిగతా2లో...




# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

● గగన్యాన్ తదితర అంశాలపై చర్చించామని మోడీ ట్వీట్

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 18: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధానితో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందిం చారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా మిగతా2లో...

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్ణకమన్న కెటిఆర్, కవిత



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్18: రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు మిగతా2లో...



## జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

- తమకే సపోర్ట్ ఇవ్వాలని రిక్వెస్ట్

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 18: ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక మిగతా2లో...

## ఓబుళాపురం మైనింగ్ కేసు

మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు



2లో

# ఇదో చెత్త సర్కార్

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్18: తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' మిగతా2లో...

## ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ



తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 18: మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మిగతా2లో...



## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

అవార్డు పొందిన సినీ ప్రముఖులకు సిఎం సన్మానం

తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్18: భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను మిగతా2లో...

## 2040 నాటికి చంద్రుడిపై అడుగు

- జాబిల్లిపై త్రివర్ణ పతాకం ఎగరవేస్తాం
- లోక్‌సభలో శుభాంశు శుక్లాపై మంత్రి వెల్లడి
- బీహార్‌పై చర్చించాలంటూ విపక్షాల వాకౌట్



తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 18: భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో 2040లో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ప్రసంగించారు. శుభాంశు శుక్లా యాత్ర విజయవంతం కావడంతో పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో మిగతా2లో...

## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

- గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన
- అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి



తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్18: రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన మిగతా2లో...

# ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ కాల్..

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వాలని కోరారు. వచ్చే నెల 9వ తేదీన ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఎన్డీయే కూటమి ఎస్‌వీ రాధాకృష్ణన్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి కూడా నేడో రేపో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. ఉప రాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఎన్డీయే భావిస్తోంది. ఈ క్రమంలోనే పోటీ లేకుండా చూసేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు విపక్ష నేతలకు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేసి మాట్లాడారు. వాళ్ల నుంచి సానుకూలంగా స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ కాల్ చేసి మద్దతు కోరారు. ఈ అంశంపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం చెబుతానని జగన్ బదులిచ్చినట్లు సమాచారం.

# ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.

# 2040 నాటికి చంద్రుడిపై అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ యాత్రను చేపట్ట బోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు- పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు. లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తికాక ముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

# ఓబుళాపురం మైనింగ్ కేసు

**● మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్18:** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# ఇదో చెత్త సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

# అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహింపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గొల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్టార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ పక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# కోటిమందికి ఎఐ ఆధారిత పౌరసేవలు

**2027 నాటికి సాకారమయ్యేలా కృషి**

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్18:** 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్‌గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# నూనె సతీష్ కుటుంబానికి “ప్రియ నేస్తం” అండగా ఉంటుంది

**• ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు**



తొలి అక్షరం/ములుగు ఆగస్టు 18: నూనె సతీష్ కుటుంబానికి ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి నాగరాజు అన్నారు, ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన నూనె సతీష్ జ్వరంతో బాధపడుతూ ఈనెల 12వ తారీకు మృతి చెందిన విషయం తెలిసిందే కాగా విషయం తెలుసుకున్న ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షు పింగళి నాగరాజు , ఆదివారం సీనియర్ జర్నలిస్టు కూనూరు మహేందర్ తో కలిసి మృతుడు సతీష్ కుటుంబ సభ్యులను పరమాశించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకు న్నారు, అనంతరం మ సతీష్ కుమారుడు , తరుణ్ తేజ్,కుమార్తె మను శ్రీ , చదువు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు , ఆయన మాట్లాడుతూ గతంలోనూ సతీష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి తన కాలు ను మోకాలు పైవరకు కోల్పోయి నా మా ట్రస్ట్ తరఫున ఆయనకు ఉచితంగా కృత్రిమ కాలును అమర్చే మనోధైర్యాన్ని ఇవ్వడంతో పాటు సతీష్ కు ప్రియ నేస్తం అండగా నిలిచిందని , అదేవిధంగా ఇప్పుడు కూడా మా ట్రస్టు ఆధ్వర్యంలో. సతీష్ కుమారుడు ,కుమార్తె కు , హాస్టల్ తో కూడిన విద్యను అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు, సతీష్ 11వ రోజు కార్యక్రమం పూర్తయిన తర్వాత కుటుంబ సభ్యులు పెద్దవారందరితో మాట్లాడిన తర్వాత పిల్లల చదువు విషయంలో పూర్తి బాధ్యత తీసుకొని వారు చదువుకునేంతవరకు మా ట్రస్ట్ ఆధ్వర్యంలో చదివిస్తామని తెలిపారు, సతీష్ కుటుంబానికి ప్రియనేస్తం ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు,

# రక్మి తండాలో భారీగా బీజేపీ పార్టీలో చేరిక యువత వైపే బిజెపి చూపు

**నెక్కొండ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నాయిని అనూష -అశోక్ కుమార్**




తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రక్మి తండాకి చెందిన 10 మంది యువకులు మాలోత్ ప్రవీణ్,మాలోత్ ధర్మ సాగర్,మాలోత్ నవీన్,మాలోత్ భాస్కర్,మాలోత్ చరణ్,మాలోత్ హరి కృష్ణ,మాలోత్ సంతోష్,మాలోత్ మహేష్,మాలోత్ హరి లు మండల ఉపాధ్యక్షులు కాసుల రంజిత్ వారి ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు నాయిని అనూష-అశోక్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని, ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు,ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్,సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సింగిల్ మోహన్ రెడ్డి,రావుల వెంకన్న మల్లం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్లలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**• బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్**

**• గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామి**





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో సోమవారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు లక్ష్మయ్య స్వామి మాట్లాడుతూ దాదాపు 350 ఏండ్ల కిత్రమే కుల మత జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం కృషి చేసిన బహుజన పోరాట యోధుడు గొప్ప సామాజిక విప్లవకారుడు గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన చక్రవర్తి సర్వాయి పాపన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి గౌడ్,మెంబర్లు నోముల కిష్టయ్య గౌడ్, లోడి నాగరాజు గౌడ్, పెద్దగాని వెంకన్న గౌడ్, నోముల శేఖర్ గౌడ్, లోడి వెంకన్న గౌడ్, నోముల దేవయ్య గౌడ్, తండ మచ్చగిరి గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మెటర్నిటీ హాస్పిటల్ ప్రారంభించిన ప్రజల మనిషి రాజన్న



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో అధునాతనంగా నిర్మించిన సొంత భవనంలో నెలకొల్పిన వాసవి మెటర్నిటీ హాస్పిటల్ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. తక్కువ కాలములో మెరుగైన సేవలు అందించి ఆదరణ పొందిన స్త్రీవైద్య నిపుణురాలు ఎస్ ఉమామహేశ్వరిదేవిని చైర్మన్ అభినందించారు. మరింత మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండీ వర్కాల బాలసుబ్రమణ్యం, ప్రముఖ స్త్రీవైద్యనిపుణురాలు డాక్టర్ సురపల్లి ఉమామహేశ్వరీ, రామాలయ చైర్మన్ బొబ్బిల్లా మురళి, డాక్టర్స్ వి పాండురంగం, శ్రీనివాస్ ప్రసాద్, వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు, చింతల సాయిలు, సిలివేరు శ్రీశైలం,ఎండీ ఎజాజ్, చింతల సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ మాజీ చైర్మన్ శ్రీనివాస చారి, పట్టణ ప్రముకులు వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**- నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు**








తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, అధ్వర్యంలో నిర్వహించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిలుగా నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్,,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,విచ్చేసి కేక్ కట్ చేసి మాధవరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ,రామలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్ చౌహాన్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు,పోలిశెట్టి భాను,మండల కార్యదర్శిలు అనుముల శ్రీధర్ రెడ్డి, కర్ర చెన్నారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షబ్బీర్,ఎండి అన్వర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్య బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రామారపు శిరీష రాము,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ, ఈదునూరి దిలీప్, సంగని వెంకన్న బోడ ప్రవీణ్,దూదిమెట్ల రాజమౌళి,మాజీ ఎంపీటీసీ రవి రావుల రాజు సుంకరబోయిన రాజశేఖర్ కొయ్యడ రాంబాబు శ్రీకాంత్,బొడ్డుపల్లి యాదగిరి బీరు కమల్,రవి,ఈదునూరి ప్రభాకర్, దయ్యాల ఐలయ్య,తాళ్ల పెల్లి భాస్కర్ పొట్లపల్లి వీరస్వామి,రాములు దయ్యాల వెంకన్న, కన్నె శంకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కొంగర దినేష్,మోతె విక్కీ, చిన్న కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్ గౌడ్, గంగపురి చంద్రమౌళి గౌడ్, కొయ్యడ రాజు అన్నబోయిన రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి

**• నెక్కొండ గౌడ సంఘం నాయకులు కారంగుల సురేష్ గౌడ్, అధ్యక్షులు కక్కెర్ల నాగయ్య గౌడ్**






తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ,జయంతిని ప్రభుత్వం నేడు అధికారికంగా నిర్వహించనుంది. అదేవిధంగా నెక్కొండ మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న జంక్షన్ లో సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పించిన,నెక్కొండ మండల గౌడ సంఘ సభ్యులు మరియు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సంఘం నాయకులు కారంగుల సురేష్,కక్కర్ల నాగయ్య,శ్రీనివాస్ వివిధ ముఖ్య నాయకులు గౌడ సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**• పాల్గొన్న గుండెపుడి గ్రామ గౌడ సంఘం నాయకులు**



తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 18: మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం, గుండెపుడి గ్రామంలో నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని గుండెపుడి గ్రామ గౌడ సంఘం సభ్యులు వివిధ పార్టీల గౌడ నాయకులు అందరూ ఏకమై జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఒక్క గౌడ కులస్తులకే కాదు అనగారిన బడుగు బలహీన వర్గాల అందరికోసం పోరాడిన వ్యక్తి అన్నారు 12 మందితో మొదలై 12 వేల మంది సైన్యాన్ని నిర్మించిన మహా నాయకుడు అన్నారు మొగల్ సుబేదారుల దౌర్జన్యాలను మట్టి కరిపించాడు గోల్కొండ కోటలో కూర్చొని ఈ రాజ్యం మొగలాయిలది కాదు తెలంగాణ ప్రజలది అని గర్జించాడు కులమత బేధాలు లేకుండా బహుజన రాజ్యాన్ని నెలకొల్పాడు తెలంగాణలో మొగలాయిల దౌర్జన్యాలు మితిమీరిపోయినప్పుడు పేద ప్రజలు పొలాల్లో పనిచేస్తూ చెమటని రక్తంగా మార్చి మొగలాయిలకి గులంగిరి చేస్తున్నప్పుడు దౌర్జన్యం మితిమీరుతుంటే వృత్తిదారుల చేతివృత్తులు కరిగిపోతుంటే వారికి ధైర్యాన్నిచ్చి పేద బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడి మొగలాయిల పాలనకు చరమగీతం పాడిన గొప్ప నాయకుడు అన్నారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు బోడపట్ల సుధాకర్ గౌడ్ , గ్రామ గౌడ సర్పంచ్ రేఖ శ్రీను మరిపెడ మండల గౌడ యువజన సంగం ప్రెసిడెంట్ గుండగాని రంగనాధ్ గౌడ్, ప్రజా ప్రతినిధులు పులుసు చిరంజీవి గౌడ్, సిపిఎం పార్టీ మండల నాయకులు గుండగాని మధుసూదన్ పులుసు వెంకన్న పెద్ద గౌడ్ రవి సోమ గాని శ్రీను పులుసు వెంకన్న కందాల రమేష్. నరేష్ ఉప్పలయ్య బోడపట్ల అశోక్ చంద్రకాంత్ యాదగిరి గ్రామ గౌడ సంగం పెద్దలు,యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు,

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయం

**ఘనంగా శ్రావణమాసంలో శివాలయంలో అభిషేకాలు**

**శ్రావణమాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని శివాలయాలకు భక్తులు పోటెత్తారు**





తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 18: శ్రావణమాసం మూడో సోమవా రాన్ని పురస్కరించుకుని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. జిల్లాలోని తొర్రూర్ దంతాలపల్లి మరిపెడ డోర్నకల్ తో పాటు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు అభిషేకాలు, కుంకుమఅర్చన నూతన వాహనాలు కార్యక్రమాలను నిర్వహించినట్లు శివాలయం అర్చకులు దేవేందర్ శర్మ తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నెక్కొండ మండల అధ్యక్షులు బక్కీ అశోక్, రావుల హరీష్ రెడ్డి



తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18: వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో గుండం రాజు -నిర్మల కుమారుడు ప్రశాంత్ నవ్య శ్రీ ల రిసెప్షన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,నెక్కొండ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ వరంగల్ జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్,లావుడ్య తిరుమల్ చౌహాన్, ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, మెట్టు నరసింహారెడ్డి, కర్ర చెన్నరెడ్డి కొంగర దినేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





పెద్దవంగర ఆగస్టు 18(తొలి అక్షరం): వడ్డెకొత్తపల్లి బస్టాండ్ దగ్గర,తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి వెంకన్న. మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి. శివరాత్రి సంపత్. మోహనరావు.జాటోత్ వెంకన్న. ఎర్రగొర్ల రమేష్. భాషబోయిన యాకయ్య. ,సోమనర్సయ్య ముత్తినేని వెంకన్న , సిరంశెట్టి వసంత ,శివరాత్రి సుగుణమ్మ,ఎల్లయ్య,రామ్మూర్తి. యాకయ్య, వెంకటేశం,వెంకన్న, గ్రామ యూత్ నాయకులు.మహేష్, శ్రీకాంత్. మోహన్. మధు ,యాకూబు , రమేష్.సాయి. మని, బాబు చింటూ. సతీష.మోహన్, రాములు. బిక్షము. కొమురయ్య.మండల మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు శాలువాతో సన్మానం చేసినారు మాజీ ఎంపీటీసీ ఎర్ర సబితా. వెంకన్న. చీలుక దేవేంద్ర. బేడుదా ఉమా. తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 1న పిఆర్టీయు మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించిన ఎంఈఓ బుధారపు శ్రీనివాస్



**పెద్దవంగర ఆగష్టు 18(తొలి అక్షరం):** మండల కేంద్రంలో జరిగిన పీఆర్టీయూ రాష్ట్ర శాఖ చేపట్టనున్న ధర్నా పోస్టర్ నీ స్థానిక ఎం ఈ ఓ బుధార శ్రీనివాస్ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ పి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ శాఖచే సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇందిరాపార్క్ వద్ద పాత పెన్షన్ సాధన కొరకు తలపెట్టిన మహా ధర్నా పోస్టులను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని తొలగించి షేర్ మార్కెట్ ఆధారిత భద్రత లేని కంట్రిబూటి పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టింది దీనికి వ్యతిరేకంగా పి ఆర్ టి యు గతంలో వివిధ సందర్భాల్లో నిరసనలు చేపట్టింది దానికి అనుగుణంగా 1/09/ 2025 రోజున ఇందిరా పార్క్ వద్ద ఒకరోజు ధర్నాకు పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ కుమార్. ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్.జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మండల బాధ్యులు బాలరాజు.విద్యాసాగర్. నరసింహారావు. సింహాద్రి.జాటోత్ రమేష్.తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలియజేసిన టిపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 18:** వరంగల్ జిల్లా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జన్మదినం సందర్భంగా హన్మకొండ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి గారు నెక్కొండ మార్కెట్ చైర్మన్,రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,లావుడియా తిరుమల్ చౌహన్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,మండల ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చొల్లేరు వెళ్లే రోడ్డులో హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్‌కి వినతిపత్రం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** యాదాద్రి యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో కురిసినటువంటి వర్షాలకు రైతులు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించాలని చొల్లేరు గ్రామానికి వెళ్లే రోడ్డులో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కలెక్టర్ వెంటనే స్పందించి బ్రిడ్జికి అయ్యే ఖర్చుల గురించి ఎమ్మెల్యేతో మరియు ఆర్.బీ డిపార్ట్మెంట్ వారితో డిస్కషన్ చేసి గ్రామస్తులకు శాశ్వత పరిష్కారం అయ్యేలా నిధులు చేకూరుస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి

**చిత్ర పటానికి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** బిఆర్ఎస్ భవన్లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి నివాళ్లుఅర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి నానమ్మ పార్థివదేహానికి నివాళులు

**● అర్పించిన మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహేచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి నానమ్మ మరణించారు. సోమవారం రోజున మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు డిసిసిబి మాజీ చైర్మన్ టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు మృతురాలి పార్థివదేహానికీ పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరివెంటా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం వెంకట్ రెడ్డి, యాస ఇంద్రారెడ్డి,కాలే మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సహాయంగా 10 బస్తాల సిమెంట్ అందచేత

**అందించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో సోమవారం రోజు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి సహకారంతో కొల్లూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పర్యవేక్షణ చేసి త్వరతగతిన కట్టుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థిక సహాయంగా కొల్లూరు గ్రామంలో గల 17 ఇండ్లకు ఒక్కో ఇళ్లకు 10 బస్తాల సిమెంటు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి మరియు ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేశ్ యాదవ్, కొల్లూరు మాజీ సర్పంచులు పిల్లలమర్రి శంకరయ్య, గాజుల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దారా బాలస్వామి, గాజుల బాలరాజ్, ముద్దపాక గణేష్, బీస్ కిష్టయ్య, కాన్రాజ్ సురేష్, శివరాత్రి ఉప్పలయ్య, అన్నపురెడ్డి ఉదయ్,కోటగిరి బాబు, కాన్, రాజశేఖర్ , బారపాటి బాలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

## అలుగు పారుతున్న మోటకొండూర్ చెరువు నీరు

**● రైతులతో కలిసి సందర్శించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుల సహకారంతో, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చొరవతో 2.50 కోట్ల రూపాయలు మిషన్ కాకతీయ నిధుల ద్వారా పునర్జీవింపజేసిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ, అలుగు పారుతున్న మోటకొండురు చెరువు వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేసి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపిన రైతులు, బిఆర్ఎస్ నాయకులు.చుట్టు పక్కల గ్రామాల రైతులు అలుగు పారుతున్న దృశ్యాన్ని చూసి మురిసిపోతున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు భూమండ్ల ఐలయ్య, పన్నాల అంజిరెడ్డి, సిరబోయిన నర్సింగ్ యాదవ్ , మల్ల గౌరయ్య, భూమండ్ల సుధీర్ , బొబ్బలి యాది రెడ్డి, బోట్ల నరసింహ, ఎండి బురాన్, భూమండ్ల యాదయ్య, జివిలిపల్లి వెంకటేష్, నల్ల జాంగిర్, బొట్ల ప్రశాంత్ , వంగపల్లి సురేష్, భూమండ్ల బీరయ్య, మోకాల అనంతరెడ్డి, బుగ్గ బాలరాజ్, బోలగాని లక్ష్మీనారాయణ, పైళ్ళ పాండు రంగారెడ్డి, సీసా ఇస్త్రారి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ పేరుతో ప్రజలతో మమేకం అవుతున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్ పేరుతో గ్రామం మొత్తం కలియ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల కట్టడాలు ఎంత వరకు వచ్చాయి కట్టడాలు పూర్తి చేయని వారిని త్వరగా పూర్తి చేయాలనీ ఇవి పూర్తి కాగానే వెంటనే మరో 92 ఇళ్లకు మంజురి ఇపిస్తానని కొలనుపాక గ్రామస్తులకు అభయం ఇస్తూ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాను అని అర్హులకు ఖచ్చితంగా అందేలా చేస్తానని మాట ఇస్తూ ఇల్లు కట్టుకోలేని అతి పేద వారికి సిమెంట్ బస్తాలు ఇప్పిస్తానని ఇల్లు త్వరగా పూర్తి చేసిన వారికీ పట్టు బట్టలు పొట్టేలును బహుకరిస్తాను వెంటనే ఇల్లు పూర్తి చేసుకోవాలి అంటూ ముఖ్యముగా వికలాంగులకు వితంతువులకు ముసలి వాళ్లకు హామీలు ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రతి వ్యక్తిని పలుకరిస్తూ ఆప్యాయంగా హక్కున చేర్చుకుంటూ ఎమ్మెల్యే అని గంభీరం లేకుండా సాధారణ వ్యక్తిలా తిరుగుతూ ఇందిరమ్మ ఇల్లే కాకుండా గ్రామంలో ఉన్న అన్ని సమస్యలు ప్రజలతో నేరుగా అడిగి తెలుసుకుంటూ ఆ సమస్యలపై వెంటనే అధికారులతో చర్చించి వెంటనే పరిష్కార మార్గం చుపిస్తున్నారు. ప్రజలు కూడా ఎమ్మెల్యేతో మమేకమై వారి సమస్యలను చెప్పుకుంటుంన్నారు. మార్నింగ్ వాక్ పేరుతో ప్రజల్తో మమేకమై అధికారులను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లే సరి అయినా మార్గం ఎమ్మెల్యే ఎంచుకున్నారని ప్రజలు అనుకుంటున్నారు. వారి వెంట ఆలేరు తహసీల్దార్ ఆంజనేయలు, ఆలేరు కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, నీలం పద్మ వెంకటస్వామి, గ్రామ పంచాయితీ అధికారులు ,స్థానిక ఎం హెచ్ ఓ పోలీసు సిబ్బంది, మాజీ సర్పంచ్ లు, తాజామాజీ సర్పంచ్ లు, వార్డ్ అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో ప్రజలు ఆశవహులు పాల్గొన్నారు

## పాలకులను గడగడలాడించిన ధీరుడు..


**సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం..**

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి**

**షాద్ నగర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**

**గౌడ సంఘాల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ**

**వివిధ గౌడ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయంతి వేడుకలు**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు18:** పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వసాన్ని ధారబోసిన మహయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలను పురస్కరించుకొని గౌడ, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమంటూతన పోరాటాలతో పాలకులను గడగడలాడించిన ఆ మహనీయుడికి ఘన నివాళులు.. జై సర్వాయి పాపన్న.. జై తెలంగాణ అంటూ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమలోనక్కల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ రాజు, బిఎస్ సుధీర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్,ఎంపిటిసి కాట్నా రవీందర్,ఎలికట్ట శ్రీనివాస్ రెడ్డి,పీర్లగూడెం రాజు గౌడ్ ,ఎడ్ల శ్రీకాంత్ గౌడ్,పీర్లగూడ అబిలాష్ గౌడ్,భానుచందర్ గౌడ్, విజయ్ గౌడ్,బాగం మధుసూదన్ గౌడ్, శంకర్ గౌడ్,గణేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్,ప్రణయ్ గౌడ్,కార్తీక్ గౌడ్, బాధేపల్లి గోపాల్ గౌడ్, నర్సప్ప గూడ మహేష్ గౌడ్,నర్సింహా గౌడ్,రమేష్ గౌడ్,నర్సిమా గౌడ్,రాజేందర్ గౌడ్,రఘు గౌడ్, లింగరం సాయి గౌడ్ మహేష్ గౌడ్, భాను ప్రసాద్ గౌడ్, వీరేష్ గౌడ్,ఉదయ్ కుమార్ గౌడ్ మరియు గౌడ, సంతోష్ గౌడ్, సంగం నాయకులు మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దీప్తి మల్టీ స్పెషాలిటీ, వెన్నెల పిల్లల హాస్పిటల్ ప్రారంభం

**● దీప్తి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్,కోమల్ డయాగ్నస్టిక్, స్కానింగ్ సెంటర్,, వెన్నెల పిల్లల హాస్పటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే... డా. మురళీ నాయక్ ...**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 18:** సోమవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన దీప్తి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్,కోమల్ దయాగ్నస్టిక్, స్కానింగ్ సెంటర్,వెన్నెల పిల్లల హాస్పటల్ ని సోమవారం ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ డా భూక్యా ఉమా మురళీ నాయక్,సుదూర ప్రాంతాల నుంచి వైద్య నిమిత్తం వచ్చే నిరుపేద వారికి అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని, సామాజిక సేవ సాటి మనిషికి సహాయం చేసే అత్యంత గౌరవప్రదమైన వైద్య వృత్తిలో మరింత అభివృద్ధి చెందాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ఎమ్మెల్యే హాస్పటల్ యాజమాన్యం శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దీప్తి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కోమల్ రాథోడ్, వెన్నెల పిల్లల ఆస్పటల్ డాక్టర్స్ పెద్ది సుధీర్ రెడ్డి, కళ్ళం జోష్నా రెడ్డి, కల్లం వీరారెడ్డి, పలువురు డాక్టర్లు,జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి

**సర్దార్ సర్వాయి పాపన్న బహుజన ధీరుడు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కార్యక్రమంలో పట్టణ గౌడ యువజన సంఘం నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** బహుజన ధీరుడు గోల్కొండ ఖిలా ను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద గల షాద్ నగర్ గౌడ్ సంఘము, యువజన సంఘము వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గోల్కొండ కోటను హస్తకత్వం చేసుకొని పరిపాలించిన ఏకైక వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అంటూ, గౌడ కుటుంబంలో పుట్టి అందరి కష్ట నష్టాలు తెలిసి, ముస్లిం రాజులకు ఎదురొడ్డి రాజ్యాలను అష్టగతం చేసి పరిపాలించిన ఏకైక వీరుడు, భువనగిరి కోటను కూడా హస్తగతం చేసుకొని పరిపాలించిన ధీరుడు, ఇప్పటికీ జానపద కళాకారుల ప్రతి పాటలో నిత్యం అలరాడుతున్న బీదల పాలిటి పెన్నిధి సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి,కృష్ణా రెడ్డి, రఘు నాయక్, మహ్మద్ ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్, గౌడ్ సంఘము నేతలు కట్ట వెంకటేష్ గౌడ్, వన్నాడా ప్రకాష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, బాలరాజ్ గౌడ్, గోవర్ధన్ గౌడ్,శ్రీశైలం గౌడ్, వన్నాడా వెంకటేష్ గౌడ్, కుమారస్వామి గౌడ్,, శ్రీహరి గౌడ్, సందీప్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్, అభిలాష్ గౌడ్ , రమేష్ గౌడ్, మధుసూదన్ గౌడ్,రాజు గౌడ్, పోలేపల్లి సందీప్ గౌడ్, మధుసూదన్ గౌడ్, మాధువలు యాదవ్, జంగారి రవి, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి ముస్లిం మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైనటువంటి ఎండి ముస్తఫాకు శుభాకాంక్షలు

● ముస్తఫాను సన్మానించిన జాగృతి నాయకులు వెంకటేష్, గూడెం చెన్నయ్య



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** సిద్ధాంతాలను నమ్మి, నిరంతరం పోరాటం చేసేటటువంటి ప్రతి ఒక్కరికి, మానవసేవే మాధవ సేవగా భావించి సమాజంలో బడుగు బలహీన వర్గాలను అక్కున చేర్చుకొని వారి కోసమే నిరంతరం పరితపిస్తూ, వారి సంక్షేమమే తమ ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, సదా ప్రజలతో మమేకమై నిలిచి ఉండే వారికి పదవులు వరిస్తాయి. తెలంగాణ జాగృతి ముస్లిం మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైనటువంటి ఎండి ముస్తఫాకు శుభాకాంక్షలు గ్రామీణ స్థాయి నుంచి ఈరోజు జిల్లా రాష్ట్ర స్థాయి వరకు పదవులు పొందినటువంటి ముస్తఫా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిలిస్తే పలికే నాయకుడు అవకాశం రావడం అనేది చాలా గొప్ప విషయం వారు రాబోయే రోజుల్లో పేద ప్రజలకు మరియు ముస్లిం ప్రజలకు సేవ చేయాలని మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జాగృతి నాయకులు వెంకటేష్ గూడెం చెన్నయ్య సన్మానం చేయడం జరిగింది . రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు ఆకాంక్షించారు.

# విజేత జూనియర్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం క్యాంపియన్

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్**

**విస్తృతంగా సభ్యత్వం తీసుకోవాలని విద్యార్థులకు పిలుపు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అధ్యయనం పోరాటం నినాదాలతో 1970లో ఏర్పడి నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారం అయ్యే వరకు నిలుస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ అన్నారు.. అందరికి సమానమైన విద్యా అందించాలన్నారు. విద్యార్థుల హక్కుల కోసం సామాజిక న్యాయం, మరియు ప్రగతిశీల భావజాలం కోసం నిరంతరం పోరాడుతున్నది అన్నారు. నిరంతరం విద్యార్థుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘంలో సభ్యులుగా చేరాలని పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం అనేది విద్యార్థులను ఈ ఉద్యమంలో భాగం చేసే ఒక ముఖ్యమైన అడుగు, విద్యార్థులను సామాజిక, రాజకీయ చైతన్యం చేస్తుంది అన్నారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకోవడం అంటే కేవలం ఒక సంస్థలో చేరడం మాత్రమే కాదు, ఒక ఉద్యమంలో భాగమై, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయడం. ఈ మెంబర్‌షిప్ ద్వారా విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడటమే కాకుండా, విద్యా వ్యాపారకరణ, కుల వివక్ష, ఆర్థిక అసమానతలు, మరియు మతతత్వం వంటి సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుంటారు. ఎస్ఎఫ్ఐ సభ్యులు జాతీయ మరియు స్థానిక స్థాయిలో జరిగే ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటారు, ఇది వారి నాయకత్వ లక్షణాలను మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్ మరి ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు ప్రవీణ్ చరణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీదల రక్షకుడు సర్దార్ సర్వాయి పాపన్న

● బహుజనుల పక్షపాతిగా ఉద్యమించిన మహానేత

● మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్

● షాద్ నగర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

● షాద్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు






**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** బహుజనుల వర్గానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న పేదల పక్షపాతిగా, బీదల రక్షకుడిగా నిలిచి బహుజనులను చైతన్యం వైపు మలిపిన గొప్ప మహానీయుడు అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. సోమవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ని పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణలోనే మొదటి స్వతంత్ర సమరయోధుడిగా పేరుందారని, అనిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి పేద ప్రజల పక్షాన నిలిచారని గుర్తు చేశారు. పాపన్న పాలనలో కులం మతం అనే తేడా లేకుండా సమన్యాయంతో పనిచేశారని, ఆయన పనితీరు నేటితరం నాయకులకు, యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాజరిక వ్యవస్థలో పేదల భూములకు రక్షకుడుగా నిలబడి, పన్నులను వ్యతిరేకించిన గొప్ప ఉద్యమకారుడని, ఇలాంటి నాయకుడు బహుజన కులంలో జన్మించడం బహుజనుల అందరికీ గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, జూపల్లి శంకర్, సుధీర్, ప్రేమ్ కుమార్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు మరియు గౌడ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి రావలసిన యూరియా వెంటనే విడుదల చేయాలి

● యూరియాను వెంటనే విడుదల చేయాలని పార్లమెంట్ హౌస్ బైట నిరసన తెలిపిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్...



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 18:** తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పార్లమెంట్ హౌస్ బైట నిరసన తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎంపీలు పోరిక బలరాం నాయక్,మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,గడ్డం వంశీ కృష్ణ. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతులకు యూరియా కొరతపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది అని అన్నారు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే కేంద్రమంత్రి జేపీ నడ్డాని కలిసి విన్నవించినా,బలరాం నాయక్ పలుమార్లు లేఖలు రాసినా స్పందించినప్పటికీ యూరియా కొరతను తీర్చలేదు.తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 3.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, రేపు పార్లమెంట్‌లో వాయిదా తీర్మానం ఇవ్వడంతో పాటు, మకర్ ద్వార్ వద్ద నిరసన తెలపనున్నాము అని తెలిపారు. రైతుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పోరాడుతుంది. రైతులకు పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

● ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 18:** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు, ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు,అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు,ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.

# ఒక్కో బస్తా రూ.320 నుంచి రూ.340 వరకు విక్రయం

● అంతపెట్టి కొనలేమని పీఏసీఎస్ కార్యాలయం రైతుల ధర్నా ● అక్కడ అరకొరగా సరఫరా.. ఇండెంట్ పెట్టినా రాలేదని సమాధానం ● బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా ● మండల అధ్యక్షులు సతీష్




**తొలి అక్షరం/నరసింహులపేట ఆగస్టు 18:** మండల కేంద్రానికి గత పది రోజుల నుండి యూరియా రావడంలేదని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా నిర్వహించినట్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సతీష్ అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియాను కొందరు అక్రమార్కులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఒక్కో బస్తా రూ.320 నుంచి రూ.340వరకు విక్రయిస్తున్నారు. రూ.266.50లకు విక్రయించాల్సిన బస్తాను ఇంత ధర పెట్టి కొనలేమని రైతులు పీఏపీఎస్‌లకు పరుగులు తీస్తున్నారు. అక్కడ అరకొరగా పంపిణీ చేయడంతో ఇది సరిపోదని సిబ్బందితో వాదనకు దిగుతున్నారు. ఇండెంట్ పెట్టాం వస్తుందని చెప్పడంతో పీఏపీఎస్‌ల వద్దే పడిగాపులు పడుతున్నారు.రెండు కట్టలే ఇస్తామనడంపై ఆగ్రహంమండలానికివచ్చిన యూరియాను గుట్టుచప్పుడు కాకుండా బ్లాక్ చేయడంతో రైతులు అధిక ధరలకు బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో కట్టను రూ.340, ఆపైన ధరకు కొనుగోలు చేయలేక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు పీఏసీఎస్ పరిధిలో 22 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో సుమారుగా 30వేల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ పీఏసీఎస్‌కు రైతులు యూరియా కావాలని వెళ్తే ఇండెంట్ పెట్టి చాలా రోజులైందని, ఇంతవరకు రాలేదని అక్కడి వెనుదిరుగుతున్నారు. యూరియా కోసం పీఏసీఎస్ వద్దకు వచ్చిన రైతులకు సమాధానం చెప్పలేకపోతున్నామని, ఇక్కడి డిమాండ్‌కు అనుగుణంగా యూరియాను తమ సొసైటీకి ఇవ్వాలని పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతులు యూరియా రైతులకు ఎందుకు ఇవ్వమని సభ్యులు కోరుతున్నారు.ప్రతి వారం రోజుల నుండి రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆయన అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల ఏఓ అధికారి స్పందించి పలు ఫెర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యనారాయణ తో పాటు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బహుజన పోరాట వీరుడు సర్వాయి పాపన్నగౌడ్

**సమరయోధుడు పాపన్న గౌడ్ సేవలను కొనియాడిన రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** బహుజన పోరాటాల వీరుడిగా అందరి గుండెల్లో నిలిచిపోయిన సర్దార్ సర్వాయి పాపన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని నందిగామ గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులు (సదర్ శీను) స్పష్టం చేశారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను కొనియాడుతూ మాట్లాడారు. మొఘల్ సామ్రాజ దూరంగతాలను ఎండ గడుతూ, వారి పెత్తనాన్ని ఎదిరించి గోల్కొండ కోటను జయించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గురించి భావితరాలకు తెలిసే విధంగా ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు....దైద వెంకన్న**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 18:** వరంగల్ లేబర్ కాలానికి చెందిన జక్కం దాసు,మంజుల దంపతుల 29వ పెళ్లి రోజు సందర్భంగా వరంగల్ కి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలిపి వారికి మొక్కలు ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న మాట్లాడుతూ ఈ రోజు మనం కొంత వరకు బాగానే ఆక్సిజన్ పీర్చుకొని హాయిగా జీవిస్తున్నము కాని రాబోయే పిల్లల పరిస్థితి ఆలోచించితేనే చాలా భాద కరంగా ఉంది ఎందుకంటే మానవులు చెట్లు నరికి వెయ్యడం వాళ్ల వారికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందే పరిస్థితి లేదు. వారు ఆక్సిజన్ సిలిండర్ పెట్టుకొని తిరిగే రోజులు దగ్గరలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మీ అందరికీ నా హృదయ పూర్వక వందనలతో మీకు నా చిన్న విన్నపం విని చెట్లను నరకడం ఆపి ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని కోరుకుంటున్నాను.

# మారుతి మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవం

● ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ● పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్




**తొలి అక్షరం/కొత్తూరు, ఆగస్టు 18:** షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన మారుతి మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మాదారం నరసింహ గౌడ్, జె శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్, గోవింద్ రెడ్డి,మాదారం కృష్ణ, ప్రభాకర్ రెడ్డి,మోరా జనార్దన్ రెడ్డి పేపర్ యాదయ్య, శివ చారి సాగర్ అనిల్, ఇప్పలసూరి నగేష్, రామునాయక్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆలేరు పోలీసులు

**ధన్యవాదాలు తెలిపిన భాదితుడు, గ్రామస్తులు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామం వద్ద ఇక్కుర్తికి చెందిన వంగాల మధుసూదన్ రెడ్డి ద్విచక్ర వాహనంపై నుండి అదుపుతప్పి కింద పడడం జరిగింది. అటుగా వెళ్లి వస్తున్న ఆలేరు పోలీసు వారు తక్షణమే అతనికి ప్రథమ చికిత్స చేసి 108 వారిని పిలిచి ఆలేరు ఏరియా ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. దీనికి బాధితుడు,గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంలో కానిస్టేబుల్ సైదులు,ప్రసాద్,నవీన్,అశోక్,నరేష్, తదితరులతో పాటు, బహదూర్ పేట గ్రామ ప్రజలు ఉన్నారు.

# వృక్షో రక్షిత రక్షితః

**- మానవాళికి ప్రాణవాయువు ఇచ్చే వన సంపదను కాపాడుదాం మానవ మనుగడకు దోహదపడదాం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని నర్సరీ వద్ద శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవ సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, లోడి రోహిణి, కొల్లోజు లక్ష్మి యాస వరలక్ష్మి, పద్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి నివాళులు అర్పించిన కలెక్టర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోల జయరాములు పూలమాలవేసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంఘం జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి చేయూత

- **స్నేహితుని తల్లికి రూ.15వేలు, క్వింటా బియ్యం అందజేత**



**తొలిఅక్షరం/కేసముద్రం ఆగస్టు 18:** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన చీపురు భిక్షపతి ఇటీవల మృతి చెందడంతో ఆయన తల్లికి కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ 2003-04 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.15వేల నగదు, ఒక క్వింటా బియ్యం సోమవారం అందజేశారు. బాల్యమిత్రుడు మృతిచెందడంతో స్నేహితులంతా స్పందించి వృద్ధురాలైన ఆ తల్లికి సహాయాన్ని అందించారు. కొడుకు చనిపోయిన బాధలో ఉన్న ఆ తల్లికి బాల్య మిత్రులంతా ఓదార్పును ఇవ్వడమే కాకుండా మనోధైర్యాన్ని కల్పించారు. స్నేహితున్ని గుర్తుంచుకొని సహాయాన్ని అందివ్వడం పట్ల ఆ బ్యాచ్ విద్యార్థులను పలువురు అభినందించారు. ఆ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో యూరియా కొరత

**పది రోజుల నుండి యూరియా కష్టాలు**

**మండల కేంద్రంలో రైతులు ధర్నా**

**ఫెర్టిలైజర్ షాపులలో ఒక యూరియా బస్తా.అదనంగా 40 రూపాయలు వసూళ్లు?**

**మండల కేంద్రంలో ఏవో ఉన్నారా లేరా?**




**తొలి అక్షరం/నరసింహుల పేట ఆగస్టు 18:** రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. వర్షాలు ఫుల్‌గా కురుస్తుండడంతో యూరియా సేన్ అవసరం ఉన్నా సరైన సమయంలో అందుబాటులో లేదు. సోమవారం మండల కేంద్రంలో పీఏసీసీఎస్, మనగ్రోమోర్ వద్ద యూరియా కోసం రైతులు ధర్నా నిర్ణయించారు అనంతరం రైతులు మాట్లాడుతూ తిండితిప్పలు, నిద్రాహారాలు మానుకొ ని.. పడిగాపులు కాస్తున్నారు.యూరియా కొరత.. రైతులకు వ్యథ రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. వర్షాలు గత మూడు రోజులనుండి వర్షాలు కురుస్తుండడంతో యూ రియా అవసరం ఉన్నా సరైన సమయంలో అందుబాటులో లేదు. పట్టాబుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్‌తోపాటు థంబ్ ఇంప్రెషన్ చేయాల్సి ఉండడంతో ఒక్కో రైతుకు యూరియా అందించేందుకు సుమారు ఐదు నుంచి 10 నిమిషాల సమయం పడుతున్నది. దీనికి తోడు ఎకరా పొలానికి ఒక యూరియా బస్తా.. రెండు, అంతకుపైబడి ఉంటే రెండు బస్తాలకుమించి ఇవ్వడం లేదు. మరిన్ని బస్తాలు కావాలంటే మరో నాలుగు రోజులు ఆగాల్సిందే.. యూరియాతోపాటు నానో లిక్విడ్‌ను బలవంతంగా అంటగడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.పంటలు కళకళలాడుతూ.. ఏపుగా పెరుగుతున్న సమయంలో అవసరమైన యూరియా అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆన్‌లైన్‌లో యూరియా ఉన్నట్లు చూపిస్తున్నా.. కొందరు కృత్రిమ కొరత సృష్టించడం వల్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం సీజన్‌కు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచడంతో రైతులు సంబురంగా సాగు పనులు చేసుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి యూరియాను అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. ఫర్టిలైజర్ దుకాణాల్లోనూ బ్లాక్ దంధ మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాణం వద్ద యూరియా కోసం రైతులు యూరియాబస్తాలు కావాలంటే ఒకయూరియా బస్తా ఎంఆర్పి 280 ఉంటే అదనంగా 40 రూపాయలు వసూలు చేస్తున్నట్లు మండల రైతులు ఆరోపిస్తున్నారు. బస్తాలు విక్రయించాలని డీలర్‌ను కర్షకులు వేడుకున్నారు. అయినా అందుబాటులో లేవని చెప్పడంతో చేసేది లేక పలువురు నిరాశతో వెనుదిరిగారు. ప్రైవేటు ఎరువుల దుకాణాల నిర్వాహకులు కృత్రిమ కొరత సృష్టించి బయట మార్కెట్‌లో విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనిఅన్నదాతలు ఆగ్రహంమండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులలో కొన్ని వేల బస్తాలు గోదం రూమ్లలో స్టాక్ దాచినట్లు సమాచారం ఇప్పడికైనా అధికారులు స్పందించి బ్లాక్ దంధ అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



- **మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, సీఐ రాజకుమార్**
- **అనవసర ప్రయాణాలు చేయకండి అత్యవసరం అయితేనే వెళ్లండి**
- **శిధిలావస్థలో ఉన్న ఇల్లులు పాత స్తంభాల దగ్గర జాగ్రత్తలు పాటించండి**
- **ఉదృతంగా పొంగుతున్న చెరువుల దగ్గరికి వెళ్లి సెల్ఫీల లాంటివి తీయకండి**
- **ఏదైనా ప్రమాదం జరిగితే 100కి డయల్ చేసి పోలీస్ సేవలను వినియోగించుకోండి**



**తొలి అక్షరం/మరిపెడ (డోర్నకల్):** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజుల నుంచి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరిపెడ మండల పరిధిలో ఎడ్జెర్ల చెరువు నిండుకుండల మారి చెరువు కట్ట కు పగుళ్లు వచ్చి చెరువు తగ్గిపోయే పరిస్థితికి వచ్చింది గ్రామ ప్రజలు భయాందోళనలో ఉన్నారు వెంటనే అధికారులు అప్రమత్తమై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చెరువు కట్టకు మరమ్మత్తులు చేయాలి అని మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు అనంతరం పురుషోత్తమ గూడెం బ్రిడ్జి ని కూడా సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అధికారులకు,ప్రజలకు తగు సూచనలు చేశారు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ఉన్నటువంటి వాగులు, చెరువు లు ఉదృతంగా ప్రవహిస్తుంటాయి కాబట్టిస్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, అదేవిధంగా చేపల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని కోరారు. అత్యవసరం అయితేనే తప్ప అనవసర ప్రయాణాలు చేయవద్దు అన్నారు ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే అత్యవసర సమయాల్లో 100కు, డయల్ చేసి స్థానిక పోలీసులకు, సమాచారం ఆందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనల దగ్గర బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధిం చడం జరిగిందని అన్నారు అలాగే రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ, ప్రజలు కూడా గ్రామాలలో పట్టణాలలో పాత ఇళ్లు, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు అలాగే ఎడ్జెర్ల వాగు పరివాహక ప్రాంతం ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువుల కాపరులు వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూ కోల్టు, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చాం అన్నారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు. అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేసి రక్షకబటుల సేవలను వినియోగించుకోవాలి అన్నారు ఈకార్యక్రమంలో సీఐ రాజ్ కుమార్ ,ఎస్ఐ సతీష్ గౌడ్ మరొక ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం: మంత్రి సీతక్క

**ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన వారిని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి**




**తొలి అక్షరం,ములుగు ఆగస్టు 18 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రజల కోసం సమాజం కోసం ఉమ్మడి హక్కుల కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ లాంటి వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం జరుగుతుందని, చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవిత చరిత్రను వారి త్యాగాలను గుర్తుంచుకోవాలని మర్చిపోతే మాత్రం మానవ మనుగడకు భవిష్యత్తు కష్టతరం అవుతుందని , “ నాకోసం పనిచేస్తే నాలోనే ఉండిపోతావు - జనం కోసం పనిచేస్తే జనంలో ఉండిపోతావ్ “అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ ప్రాంతంలోని ఖిలషాపూర్ అనే గ్రామంలో జన్మించారని పశువుల కాపరిగా ఉంటూ రాజుల సైన్యాలను వారి ఆగడాలను ఎదిరించి, అరికట్టి ఉమ్మడి హక్కుల కోసం పోరాడారని , అన్యాయాలను ఎదిరించిన ఆయన జీవిత చరిత్ర మనకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో గౌడ్ అన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కరించడం కొరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేటట్లు చూస్తానని పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాలను త్వరలో ఏర్పాటు చేయుటకు, బీసీ భవన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాంప్రభుత్వం బి.సి. రిజర్వేషన్ 42 శాతం అమలు కు కట్టుబడి ఉందని , బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలనీ ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య 100 రక్షక కవచాలను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎక్సైజ్ సి ఐ సుధీర్ కుమార్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇంచార్జీ సర్దార్ సింగ్, బి.సి. కులస్థులు, బి.సి. సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరతను తక్షణమే తీర్చాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన.....కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్.**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 18:** మహబూబాబాద్ జిల్లాలో వర్షాలు సమృద్ధిగా పడుతున్న ప్రస్తుత తరుణంలో వరినాట్లు చివరిదశకువచ్చి,పత్తి మొక్కజొన్న పంటలకు కావలసిన యూరియా దొరకక ప్రాథమిక సహకార సంఘాలు,ఆగ్రోస్ కేంద్రాలు, ఫెర్టిలైజర్స్ షాపుల చుట్టూ రైతులు తిరుగుతూ తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారని, ప్రస్తుత సీజన్లో రైతులకు ఎంత యూరియా అవసరమో అంచనా వెయ్యటంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని ,దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని తెలిపారు. రైతులు ఉదయం నుంచి రాత్రి వరకూ లైన్ లలో నిలబడిన ఒక్క బస్తా కూడా దొరటం లేదని,చెప్పులను లైన్ లలో పడుతూ ప్రభుత్వం పై నిరసన తెలుపుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ,కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంపై ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తూ, రైతుల పాలిట శాపంగా మారారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చిరైతులకు అవసరమైన యూరియా వెంటనే సరఫరా చేయాలని లేనియడల తెలుగుదేశం పార్టీ రైతులతో కలసి ప్రభుత్వం పై నిరసనలు,ధర్నాలు చేస్తూందని హెచ్చరించారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కోటా మేరకు యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి

● సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, పాల్గొన్న రైతులు. ● కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు స్పందించాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి డిమాండ్..





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 18:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సృష్టిస్తున్న యూరియా కొరతను నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి మాట్లాడుతూ కావాలనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా కొరత చేస్తుందన్నారు ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కేంద్రం యూరియా కొరత సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్ర కోట మేరకు మూడు లక్షల టన్నుల యూరియా తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు రాష్ట్రానికి రైతాంగానికి అన్యాయం జరుగుతుంటే కనీసం నోరు మెదపడం లేదని అన్నారు, రాష్ట్రంలో కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ఉండి తెలంగాణ రైతాంగానికి అన్యాయం జరుగుతుంటే ఒక్కరు కూడా మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు వెంటనే కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి రావలసిన యూరియా సరఫరా చేయాలని లేకుంటే బిజెపి మంత్రుల ఎంపీల ఎమ్మెల్యేల ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి,, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట వెంకన్న, తండా సందీప్, వీరవెల్లి రవి, మేక వీరన్న, వంకా యలపాటి చిరంజీవి, నక్క నాగార్జున, తండ సతీష్, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, డి రమేష్, పెద్ద లింగయ్య, జీ రమేష్, వంగూరి నాగేంద్రబాబు, నేరెళ్ల వెంకన్నలు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 18:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని కల్లుగీత గౌడ పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి దుర్గయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి చంద్రశేఖర్ గౌడ్ ఉపాధ్యక్షుడు కునూరు అంజయ్య గౌడ్ సొసైటీ డైరెక్టర్స్ చిత్తలూరు అచ్చయ్య గౌడ్ ఉయ్యాల మల్లయ్య గౌడ్ కుక్కడపు స్వామి గౌడ్ సద్దల సత్తయ్య గౌడ్ కునూరు అశోక్ గౌడ్ కల్లూరి రవికుమార్ గౌడ్ గౌడ సంఘం పెద్దలు కునూరు సత్తయ్య గౌడ్ రవికుమార్ గౌడ్ ముత్తయ్య గౌడ్ ఉడతల శ్రీను కునూరు శేఖర్ గౌడ్ తోలుపునూరు శ్రీనివాస్ గౌడ్ ఆకుల అంజయ్య గౌడ్ సద్దల కృష్ణయ్య గౌడ్ తాళ్ల పెల్లి జితేందర్ గౌడ్ చిత్తలూరు సతీష్ గౌడ్ తాళ్లపల్లి బాలకృష్ణ గౌడ్‌లు పాల్గొన్నారు మొగలు అరాచకాలను నిజాం రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించి గోల్కొండ కిల్లా పై జెండా ఎగరవేసిన ధీరుడు వీరుడు అని కొనియాడారు



# కాటమయ్య బస్తిలో సిసి రోడ్లు మురుగు కాలువ నిర్మాణాలు లేకపోవడం వలన బురద గుంటలుగా మారిన రోడ్లు

● ఎంఏ ఇగ్బాల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరిగాడి రమేష్ సిపిఎం పట్టణ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 18:** సిపిఎం పోరుబాట సందర్భంగా సోమవారం రోజున కాటమయ్య నగర్ కాలనీలలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలోసమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటమయ్యబస్తీ ద్వారకా నగర్ కాలనీలలో సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మాణం లేకపోవడం వలన గత కొంతకాలంగా పట్టణంలో కురుస్తున్న వర్షాలకు కాలనీలలోని రోడ్లు బురద గుంతలుగా ఏర్పడి కాలనీవాసులు ఇంటి నుండి బయటకు రాలేని పరిస్థితులు ఉన్నాయని వారు అన్నారు. సమస్యలను పరిశీలించినప్పుడు అక్కడ ప్రాంత ప్రజలు అనేకమంది సిపిఎం బృందం దగ్గరికి వచ్చి ఈ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ప్రభుత్వం సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు వాపోయారు. ఈ విషయమై సిపిఎం నాయకులు మాట్లాడుతూ గతంలో స్థానిక ఎమ్మెల్యేకి ఈ ప్రాంతంలోని సమస్యలను చెప్పి చింతకింది గీతాంజలి ఇంటి నుంచి మైలారం రమేష్ ఇంటి వరకుసీసీ రోడ్ల నిర్మాణం మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా ఘనగాని మల్లేశం ఇంటి నుండి మోరీగాడి వెంకటేష్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పుడు వెంటనే సిసి రోడ్ నిర్మాణం చేపిస్తానని హామీ ఇచ్చారని దాదాపుగా పది నెలలు గడిచిన పనులు ప్రారంభం కాకుండా ప్రజలు వర్షాకాలంలో అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో గుంతలు ఏర్పడినప్పుడు పోయవలసిన మోరం సైతం నామమాత్రంగా బురద నీటిలో ఎంతో కొంత చల్లినట్టు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ ప్రాంతంలో వీధి లైట్లు సైతం లేక చీకటి అయితే అనేక కాలనీలు అంధకారంలో ఉంటున్నాయని ఆలేరు రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి పాత వాటర్ ఫిల్టర్ ఏరియాలో లైట్లు పాత ఎమ్మార్వో కార్యాలయం కాలనీలోని లైట్లు కాటమయ్య బస్తీలోని మైలారం రమేష్ ఇంటి ప్రాంతంలో శివాలయం వీధిలోని వీధిలైట్లు వెలగడం లేదని గతంలో ఈ ప్రాంత ప్రజలు మున్సిపల్ అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్నప్పటికీ నెలలు గడిచిన కనీసం వీధిలైట్లు ఏర్పాటు చేయలేని దీన స్థితిలో ఆలేరు మున్సిపాలిటీ ఉందని ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు ఎండి మతి యాసారపు ప్రసాద్ ఎండి ఖలీల్ బర్ల సిద్దులు లక్కాకుల శీను బేతి రఘురాములు అంగిరేకుల భాగ్య రుద్రవీణ పప్పి రచ్చ రాజేష్ రచ్చ వజ్రమ్మ కటకం పుష్పమ్మ మొరిగాడి అనిత కుడుదుల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి.!

● మండపాల వద్ద విద్యుత్,అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూసుకోవాలి ● షాద్ నగర్ మినీ ఇండియా అంటూ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కితాబు.! ● గణేష్ ఉత్సవాల నిర్వాహణపై ఏసీపీ లక్ష్మి నారాయణ సమావేశం.!

● హాజరైన మున్సిపల్ కమిషనర్,విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.!







**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 18:** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలని షాద్ నగర్ ఏసీపీ లక్ష్మి నారాయణ అన్నారు.సోమవారం పట్టణంలోని బుగ్గా రెడ్డి గార్డెన్ లో పోలీసుల ఆధ్వర్యంలో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి తెలంగాణ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బండారి రమేష్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబయ్య,మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, సీఐ విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ,మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ,,,గణేష్ ఉత్సవాలు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.మండపాల ఏర్పాటు నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయాలని తెలిపారు.ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ,,,మండపాల వద్ద ఎటువంటి విద్యుత్,అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా,ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు.**షాద్ నగర్ మినీ ఇండియా..!** షాద్ నగర్ ప్రాంతం మినీ ఇండియా అంటూ కితాబిచ్చారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్..వినాయక చవితి పండుగ సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, షాద్ నగర్ పరిశ్రమల ప్రాంతంగా మారిందని,వ్యాపారాల నిమిత్తం ఇక్కడ అన్ని ప్రాంతాల ప్రజలు వస్తూపోతుంటారు కాబట్టి షాద్ నగర్ ను మినీ ఇండియా గా అభినర్ణించవచ్చని అన్నారు.షాద్ నగర్ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కాబట్టి ఇతర ప్రాంతాల వారిని దృష్టిలో పెట్టుకొని పోలీసు వారు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటివరకు ఎలాంటి సంఘటనలు జరగలేదు కాబట్టి భవిష్యత్తులో కూడా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే ఆస్కారం లేదు కాబట్టి మేమందరం మతసామరస్యంగా ఇప్పటివరకు ఒకరికి ఒకరు పరస్పరం సహకరించుకుంటూ పండుగలు జరుపుకుంటున్నామన్నారు.హిందూ సోదరులు ముస్లిం పండుగలకు వచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ముస్లిం సోదరులకు దసరా,సంక్రాంతి పండుగలకు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సోదర భావంతో మెలుగుతున్నాం కాబట్టి ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలు మతసామరస్యంతో జరుపుకోవాలని కోరారు.**ఉత్సవాలు శాంతి యుతంగా జరుపుకోవాలి.!** గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలని సూచించారు షాద్ నగర్ ఆర్టీఏ అధికారి వాసు..పోలీసుల ఆధ్వర్యంలో శాంతి సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,, ఉత్సవ విగ్రహాలను తరలించేటప్పుడు కచ్చితంగా అనుభవం కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.తప్పని సరిగా లైసెన్స్ ఉండాలని కోరారు.ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు,యువకులు, పోలీసు అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి



**ఆన్లైన్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరపాలి**

**రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 18:** నానో యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని, యూరియా అమ్మకాలు ఆన్లైన్ ద్వారా మాత్రమే జరపాలని, భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని,జిల్లా కలెక్టర్ సూచించారు,సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు, ఆగ్రోస్ వ్యవసాయ దుకాణాల ద్వారా, ఇతర ప్రైవేటు షాపుల ద్వారా యూరియా విక్రయించాలని, అవసరం ఉన్నచోట డిమాండ్ కనుగుణంగా యూరియాను తెప్పించడం కోసం ప్రతిపాదనలు పంపామని, అందుకు అనుగుణంగా సంబంధిత మండల స్థాయి అధికారులు రైతు వివరాలు పాసుబుక్, ఆధార్ కార్డ్, ద్వారా ఆన్లైన్ విధానంలో ప్రస్తుతం ఉన్న యూరియాను సరఫరా చేయాలన్నారు, యూరియాను అధిక ధరలకు అసలు విక్రయించకూడదని, కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన సూచించారు,సహకార శాఖ, ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు రైతులకు యంత్రాంగానికి సహకరిస్తూ ఉండాలని సూచించారు, అనవసర వదంతులను రైతులు అసలు నమ్మవద్దని తెలిపారు, కొంతమంది అక్రమ నిల్వలు చేసినట్లు, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, తమ దృష్టికి వచ్చిందని అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,మండల స్థాయిలో టాస్కోఫోర్స్ కమిటీల ద్వారా నిత్యం ఫర్టిలైజర్ స్ దుకాణాలను తనిఖీ చేయాలని, పి ఓ ఎం ఎస్, ఆన్లైన్, గోడౌన్ నిలువలు సరిపడాలని సూచించారు,ప్రస్తుతం ఉన్న సేల్స్ వివరాలను స్టాక్ వివరాలను విషయ సూచిక ద్వారా రైతులకు తెలియపరచాలని ఆయన కోరారు,సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయాలని ఆయన సూచించారు,నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రస్తుతం వేయవలసిన యూరియా ఫర్టిలైజర్స్ గురించి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు రైతు వేదికల ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు యూరియా అమ్మకాలు చేయాలన్నారు,భారీ వర్షాల కారణంగా వరదలు పెరిగే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలని నిత్యం నివేదికలు సమర్పించాలని వంతెనలు, ట్యాంకులు, లో లెవె ల్ కాజ్వేలు,నిత్యం గమనిస్తూ ఉండి ప్రజలకు వరదల వలన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు, పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పలు సూచనలు చేశారు, సంబంధిత అధికారులు, అన్ని మండలాల నుండి ప్రత్యేక అధికారులు సంబంధిత సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

## సీఎస్కే గ్రీన్ విల్లాస్ కాలనీలో ఘనంగా జరిగిన జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** సీఎస్కే గ్రీన్ విల్లాస్ కాలనీ అధ్యక్షుడు బంటారాం మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం సాయంకాలం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరిభూషణ్ పటేల్ ప్రత్యేకంగా హాజరై కాలనీ అధ్యక్షుడిని పుష్పగుచ్చాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎస్కే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అరటి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, కోశాధికారి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు పోలిపల్లి రమేష్ గౌడ్, ఇంజమూరి గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శులు బిక్షపతి, ప్రశాంత్, దత్తాత్రేయ, నాగిళ్ళ కిషోర్,అడ్వైజర్ కమిటీ సభ్యులు డా శివానంద్, డా చందులాల్ రాథోడ్,డా కిరణ్,వెంకటయ్య యాదవ్, శేఖర్, గోపాల్ నారాయణ, రాఘవేందర్ రాజు, రమేష్ మరియు ఇతర కాలనీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.అనంతరం భోజన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. మహిళలు మాట్లాడుతూ – మన సీఎస్కే గ్రీన్ విల్లాస్ కాలనీ ఒక పెద్ద కుటుంబ సమూహంలా ప్రతి కార్యక్రమాన్ని కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. ఇలాంటి స్నేహపూర్వక వాతావరణం ఎల్లప్పుడూ కొనసాగాలని మనందరి ఆకాంక్ష అని పేర్కొన్నారు.ఈ వేడుక లో కాలనీవాసులు అధ్యక్షుడు బంటార మహేష్ గౌడ్‌ని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# షాద్ నగర్‌లో మహా కుంభ సంప్రోక్షణ, పవిత్ర ఉత్సవాలు

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు నేతృత్వంలో పూజలు

## హాజరైన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, పట్టణ ప్రముఖులు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు నేతృత్వంలో పెద్ద జానమ్మపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న మహా కుంభ సంప్రోక్షణ, పవిత్ర ఉత్సవాలు. ఎంతో భక్తి ప్రవక్తులతో కొనసాగుతున్న ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలకు పలువురు ప్రముఖులు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు అవుతున్నారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమాలకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. ఈనెల 15వ తారీకు నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు 20వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ నిర్వహకులు తెలిపారు. సోమవారం నిత్య సేవాకాలం, వేదాది విన్నపాలు, నిత్యహవణం, సుదర్శన హెూమం, విశేష హెూమం, నిత్య పూర్ణాహుతి, పవిత్రాంగ విశేష ఆరాధనలు, వేదాది శాత్తుమురై, తీర్థ ప్రసాద గోష్ఠి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించిన బీసీ సేన నాయకులు నాయకురాళ్లు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** పేదల పాలిటీ పెన్నిధి, బడుగు బలహీన వర్గాల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు షాద్ నగర్ పట్టణంలో బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సేన నాయకులు, నాయకురాళ్లు పాల్గొని మండల ప్రజా పరిషత్ ఆఫీస్ ఎదురుగా గల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సేన షాద్ నగర్ టౌన్ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్, బిసి సేన టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్ మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆగస్టు 18వ తేదీ 1650 సంవత్సరములో ఖిలాషాపూర్ గ్రామంలో రఘునాథ పల్లె మండలం జనగామ జిల్లా పూర్వపు వరంగల్ జన్మించడం జరిగిందని, ముస్లిం రాజులకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను ఆక్రమణ చేసుకుని కొన్ని రోజులు పరిపాలించిన తర్వాత భువనగిరి కోటను ఆక్రమించి పరిపాలన సాగించి, పేదల పాలిట పెన్నిధిగా మారానని, బడుగు బలహీన వర్గాల ప్రజల్లో అభివృద్ధి కాంతులు వెదజల్లిన సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల పాలిట మహెూన్నతుడని తెలిపారు. అధ్యక్షులు మేకల వెంకటేష్, అసెంబ్లీ యువజన అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ, ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి, నందిగామ మండల ఉపాధ్యక్షులు నరసింహులు, చౌదరిగుడా మండల బీసీ సేన అధ్యక్షులు బోయ చెన్నయ్య 15వ వార్డు అధ్యక్షులు సింధూర పాల్గొన్నారు.

# డాక్టర్ అశోక్ కుటుంబానికి పరామర్శించిన గురువు ప్రొఫెసర్ ఎం బ్రహ్మానందం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 18:** రామన్నపేట మండలంవెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ అశోక్ తండ్రి ఎర్రోళ్ల మల్లయ్య ఇటీవల మరణించాడు రాష్ట్రంలో వర్షాభావం ప్రభావం వలన అంత్యక్రియలకు అదేవిధంగా దశదినకర్మకు రాలేకపోయినందున ఈరోజు వచ్చి ఆ కుటుంబాన్ని ప్రొ.బ్రహ్మానందం పరామర్శించారు. ధైర్యం చెప్పి ఎర్రోళ్ల మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధలు అనేవి వస్తుంటాయి. అన్నిటిని జయించి ముందుకు వెళ్లాలని సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్డీ కాన్వకేషన్ పట్టా అందుకోవాలని సూచించాడు. వికలాంగుల కోసం పరిశోధన చేసిన తన విద్యార్థి డాక్టర్ ఎన్ అశోక్ ముందుతరానికి ఆదర్శంగా నిలిచాడని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కోమ్మాయిగూడెం గ్రామంలో ఘనంగా కట్టమహేశ్వర పెద్దమ్మ బోనాలు




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 18:** రామన్నపేట మండలం కొమ్మాయిగూడెంగ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వీర బోనం ముస్తాద్దారి హనుమాన్ గుడి దగ్గర బాలగోని బుచ్చయ్య ఇంట్లో నుండి బయలుదేరగా గౌడ కులస్తులు పెద్దమనుషుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తునా పాల్గొని ఓం నమశ్శివాయ స్మరణంతో స్వామి ఆటా పాటలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎర్ర వెంకటేష్ గౌడ్, సంగం సభ్యులు బోయపల్లి రామలింగయ్య, బాలగోని నరసింహ, ఎర్ర రవీందర్ బోయపల్లి రాములు బాలగోడు అంజయ్య గోపగోని దాసు, ఎర్ర రమేష్, ఎర్ర శేఖర్, కునూర్ కృష్ణ గోపోని వెంకటరమణ బాలగోని శ్రీనివాస్ ఎర్ర నరసింహ కల్లూరు జంగయ్య బోయపల్లి శ్రీనివాస్ వీరమల్ల లింగస్వామి, బోయపల్లి నాగరాజు, బోయపల్లి శ్రీశైలం, గోపగోని సైదులు, ఎర్ర రమేష్ వీరమల్ల నరసింహ, గోపగోని వీరస్వామి, బాలగోని అంజయ్య, వీరమల్ల అంజయ్య, వీరమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కట్టమహేశ్వర పెద్దమ్మ బోనాలు





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 18:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని నిదాన పల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వీర బోనం ముస్తాద్దారి వంగల రవి ఇంట్లో నుండి బయలుదేరగా గౌడ కులస్తులు పెద్దమనుషుల సమక్షంలో అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తునా పాల్గొని ఓం నమశ్శివాయ స్మరణంతో స్వామి ఆటా పాటలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ బుచ్చిబాబు గౌడ్, గౌడ నాయకులు కొండ మల్లేశం గౌడ్, కట్టగూరి ప్రసాద్ బాబు, కొండ శ్రీనివాస్ గౌడ్, పోతగాని రామరాజు,కొండ అశోక్ గౌడ్, వీరమల్ల బిక్షం, సొసైటీ మాజీ చైర్మన్లు కొండ నడిపి మల్లయ్య, పోతగాని కిష్టయ్య, కొండ నడిపి శేఖర్, గౌడ కొణతం నాగభూషణం, బొడిగె రంగయ్య, కొండ లింగయ్య, గంగాపురం లక్ష్మయ్య, పబ్బతి ఆంజనేయులు, కొండ రాజేందర్, కొండ ఆంజనేయులు,కొండ నరేందర్, వెంకటేశం, బబ్బురి నరసింహ, కొండ మహేష్, సుర్వి ఉప్పలయ్య, కట్టగూరి పాండు, గంగాపురం నరేష్,గంగాపురం కాటం, వంగాల శివకుమార్,గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో పీవీ వారసత్వం

- నిస్వార్థానికి నిలువెత్తు రూపం ప్రభాకర్ రావు
- ప్రభాకర్ రావుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఆగస్టు18:** పులి కడుపున పులే పుడుతుంది అనే సామెతను గుర్తు చేస్తూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమారుడు ప్రభాకర్ రావు జన్మదిన సందర్భంగా ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు తొలి అక్షరం తో తన అభిప్రాయాలను పంచుకున్నారు.ప్రభాకర్ రావు తన తండ్రి పద్ధతులను, ప్రజల పట్ల ఉన్న మమకారాన్ని, నిరహంకార స్వభావాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తిగా ప్రభాకర్ రావు నిలుస్తున్నారు. నేటి రాజకీయాల్లో ఆర్థిక శక్తికి ఎక్కువ ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఆయన తన వ్యక్తిత్వ గొప్పతనాన్ని నిలుపుకుంటూ అరుదైన నాయకుడిగా ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన అన్ని పార్టీలకు అతీతంగా, అందరికీ స్నేహితుడిగా, అజాతశత్రువుగా పేరు పొందారు. ఎటువంటి స్వార్థం లేకుండా ఇతరులకు సహాయం చేయడం ఆయన ప్రత్యేక లక్షణం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పీవీ నరసింహారావుని గౌరవించడమే కాకుండా, ప్రభాకర్ రావును వ్యక్తిగతంగా కలిసి "మళ్లీ త్వరలో కలుద్దాం" అని చెప్పడం ఒక విశేషమైన సంఘటనగా భావించవచ్చు. ఇది ప్రభాకర్ రావు త్వరలోనే ఒక సముచిత స్థానంలో వెలుగొందబోతున్నారనే సంకేతాన్ని ఇస్తోంది. ఇది ఆయన తండ్రి వారసత్వానికి కొత్త ఆరంభం అని చెప్పవచ్చు. ఈ శుభసమయం త్వరగా రావాలని ఆకాంక్షిస్తూ, ప్రభాకర్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

# డాక్టర్ సాగంటి మంజులకు పద్మ చక్ర అవార్డు




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి(మహేందర్), ఆగస్టు18:** హనుమకొండ గోపాలపురానికి చెందిన లెక్చరర్, సామాజిక వేత్త, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు, పెయింటింగ్ ఆర్టిస్ట్ ఐన డాక్టర్ సాగంటి మంజులకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ తెలుగు హాస్య నటులు మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "పద్మ చక్ర-2025 అవార్డు" ని హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆదివారం సాయంత్రం అందించారు .79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా సంగీత, సాహిత్య, సామాజిక, విద్య, చిత్ర కళా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మంజులకు ఈ అవార్డు ని ఇవ్వడం సంస్థ కు గర్వకారణం అని, తన వల్ల చాలా మంది చిన్నారులు చిత్ర కళలో రానిస్తున్నారని, తెలుగు సాహిత్యం లో తనదైన శైలి లో కవితలు రాసి చైతన్య పరుస్తూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ, ఉపాధ్యాయ విద్య కళాశాలలో ఎందరో ఉపాధ్యాయులను తయారు చేస్తున్న మంజులకు అవార్డు ఇవ్వడం సంతోషమని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు అభినందించారు. మంజుల మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషిస్తూ,సమాజం పట్ల,కళల పట్ల నా బాధ్యత మరింత పెరిగిందని,మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే దిశగా ప్రోత్సాహిస్తున్న సంస్థ బాధ్యులకు,బాబు మోహన్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# కెనరా విద్యా జ్యోతి స్కీం స్కాలర్షిప్ ఎంపికలో కొంతమంది ప్రధానోపాధ్యాయుల అతి ఉత్సాహం పెరిగింది

## పేరెంట్ ప్రభుత్వ పాఠశాల రామన్నపేట నోముల శంకర్



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 18:** రామన్నపేట మండల వ్యాప్తంగా సుమారుగా40 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా విద్యా జ్యోతి స్కీన్ స్కాలర్షిప్ కింద మండల వ్యాప్తంగా 6 యూనిట్లు ఉన్నాయి అట్టి అంశాన్ని కెనరా బ్యాంక్ మేనేజర్ లాలూ నాయక్ ప్రతి ప్రభుత్వ పాఠశాలకు నోటీస్ దృష్టికి తీసుకురాగా కొంతమంది ఉపాధ్యాయులు అతి ఉత్సాహంతో నిజమైన మెరిట్ విద్యార్థులను మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిరుపేదలైన ఎస్సీ ఎస్టీలను గుర్తించి స్థానిక ఎంఈఓ ద్వారా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ చర్చించి ఒక నిర్ణయం తీసుకోవలసి ఉండేది కానీ కొంతమంది ఉపాధ్యాయులు వారి స్వార్థం కోసం అతి ఉత్సాహంగా కొన్ని గ్రామాలకు మాత్రమే పరిమితం చేసుకున్నారు గతంలో కూడా కొంతమంది ఉపాధ్యాయులు ఇలాంటి ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేసినట్లుగా పలువురు తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు ఇట్టి విషయంలో ఒక పేరెంటుగా స్థానిక కెనరా బ్యాంకు మేనేజర్ లాలూ నాయక్ వివరణ అడగగా గతంలో జనం పెళ్లి ప్రభుత్వ పాఠశాలకు 6 యూనిట్లు అందించామని రామన్నపేట మండలం ప్రభుత్వ పాఠశాల బాలికలకు అందించామని ఈ సంవత్సరం ఎవరి ప్రమేయం లేకుండా ప్రతి ప్రభుత్వ పాఠశాలకు తమ శాఖపరమైన నోటీసు ఇచ్చామని కొంతమంది ఉపాధ్యాయులు మాత్రమే వారి యొక్క డేటాను అది నిజమైన డాటా నా కాదా అని వాళ్లు మెరిట్లో ఉన్నారా లేరా అని నాకు పూర్తిస్థాయిలో తెలవదు మేము ఇచ్చేది 6 యూనిట్లు కనుక ఇచ్చామని తెలిపినారు మారుమూల ప్రాంతమైన ప్రభుత్వ పాఠశాలల గురించి నాకు పూర్తిస్థాయిలో వివరణ తెలవదు అని సమాధానం ఇచ్చారు ఒక పేరెంట్‌గా రానున్న రోజుల్లో రామన్నపేటలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల యొక్క మెరిట్ జాబితాను గత ఆరు సంవత్సరాలు జాబితా సమాచార హక్కు చట్టం ద్వారా బయటకు తీసి అతి ఉత్సాహం చేసిన ఉపాధ్యాయుల పనితీరు తల్లిదండ్రుల ముందల ప్రజల ఉంచుతానని తెలిపినారు

# దుసకంటి నరేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, అభిమానులు

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 18:** మంచి మనసున్న మారాజు పిలవగానే పలికి మంచి స్వభావం గల వ్యక్తి కష్ట విలువ తెలిసిన మంచి వ్యక్తి బాల్ నగర్ మండలానికి చెందిన దుసకంటి నరేందర్ ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న మంచి వ్యక్తి , పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ,ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న బాల్ నగర్ మండలానికి చెందిన దుసకంటి నరేందర్ కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ షాద్ నగర్ స్నేహితుల బృందం , అభిమానులు, నియోజవర్గ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.

